విశాలాంధ్ర

శ్రీకాకుళం

బుధవారం 27, మార్చి 2024

ప్రతిష్టమైన ప్రజాస్వామ్యానికి ఓటే మూలం

విశాలాంధ్ర-సోంపేట : ప్రతిష్టమైన ప్రజాస్వామ్య నిర్మాణంలో ఓటు ఎంతో కీలకమైనదని స్థానిక ఎంపీడీఓ కె.రామారావు, వెలుగు ఏపీఎం సీవీ రవణమ్మ పేర్కొన్నారు. సోంపేట పట్టణంలో మంగళవారం స్వీప్ ఆధ్వర్యంలో అనేక మంది మహిళలతో ఓటు హక్కుపై చైతన్య ర్యాలీ నిర్వహించారు. నినాదాలు చేస్తూ సాగిన ర్యాలీ అనంతరం మహిళలను ఉద్దేశించి అధికారులు మాట్లాడారు. ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ఓటును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో త్వరలో జరగబోయే ఎన్నికలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగు సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అకౌంటెంట్ తదితరులు పాల్గొన్నారు.

స్మారక భవన నిర్మాణ విధ్వంసకులపై చర్యలు తీసుకోవాలి

వామపక్ష, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్

విశాలాంధ్ర-పలాస : విప్లవోద్యమ అమరవీరులు కుమారన్న, జయక్కల స్మారకంగా పలాస మండలం బొడ్డపాడు పరిధిలోని భూభాగంలో నిర్మితమవుతున్న భవన నిర్మాణాన్ని కొందరు దుండగులు ఇటీవల విధ్వంసం చేసి వారి విప్లవ వ్యతిరేకతను చాటుకున్నారని అటువంటి దుర్మార్గులపై ప్రభుత్వ యంత్రాంగం తక్షణమే చర్యలను తీసుకోవాలని విప్లవ వామ పక్ష ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం నిజ నిర్ధారణ కమిటీగా వెళ్లి విధ్వంసానికి గురైన అమరుల స్మారక భవన నిర్మాణాన్ని పరిశీలించి విద్రోహ చర్యను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరికైనా ఏవైనా సమస్యలుంటే ప్రభుత్వంతోనే తేల్చుకోవాలనీ అమరుల స్ఫూర్తికి జ్ఞాపకంగా ప్రభుత్వం మంజూరు చేసిన స్థలంలో కమిటీ చేపడుతున్న అమరుల స్మారక భవన నిర్మాణాన్ని రాత్రి వేళ కొందరు దొంగచాటుగా ఇలా విధ్వంసం చేయడం సరికాదన్నారు. ఈ స్మారక భవన నిర్మాణానికి తమ సంపూర్ణ మద్దతును తెలిపారు. విధ్వంసకులు భవిష్యత్తులో ఇదే పద్ధతిని పునరావృతం చేస్తే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవలసి ఉంటుందని వారు హెచ్చరించారు. ఈ విధ్వంసక చర్య వెనుక కొందరు విప్లవ ముసుగు వీరుల పాత్ర కూడా ఉందని నిజ నిర్ధారణ కమిటీ అనుమానం వ్యక్తం చేసింది. ప్రశాంతంగా ఉన్న ఉద్యానంలో విధ్వంసాలకు ఎవరు తెర తీసినా తగిన మూల్యాన్ని వారు చెల్లించుకోవలసి ఉంటుందని విప్లవ, వామపక్ష ప్రజా సంఘాల నాయకులు హెచ్చరించారు. ఈ నిజ నిర్ధారణ కమిటీలో సి.పి.ఐ నాయకులు చాపర వేణు గోపాల్, సిపిఐ (యం.యల్) లిబరేషన్ జిల్లా నాయకులు తామాడ సన్యాసిరావు, సిపిఐ (యం.యల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాష్, ఉత్తరాంధ్ర మహిళా సంఘం కార్యదర్శి పి. అరుణ, ప్రజా కళా మండలి రాష్ట్ర సహాయ కార్యదర్శి కె. నీలకంఠు, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గురయ్య, బొడ్డపాడు సర్పంచ్ తామాడ మదన్, ఉప సర్పంచ్ సుధాకర్, పలు ప్రజా సంఘాల నాయకులు అజయ్, మద్దిల రామారావు, వంకల అప్పయ్య, గంగయ్య, లక్ష్మణ, న్యాయవాది పుచ్చ వీరాస్వామి, విప్లవ అమరవీరులు కుమారన్న, జయమ్మల స్మారక కమిటి అధ్యక్షుడు గొరకల బాలకృష్ణ, ఉపాధ్యక్షులు కుత్తుం హేమక్క సహాయ కార్యదర్శి రాపాక మాధవరావు, కోశాధికారి పోతనపల్లి కుసుమ, కార్యవర్గ సభ్యులు జడే అప్పయ్య, బర్ల గోపి తదితరులు పాల్గొన్నారు.

ప్రచారాలకు అనుమతులు తప్పనిసరి

- అనుమతులు లేకుండా ఎన్నికల ప్రచారాలు నిర్వహిస్తే ఎఫ్.ఐ.ఆర్. నమోదు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సమూన్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: జిల్లాలోని ఆయా నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్న వివిధ రాజకీయ పార్టీల ప్రచారాలకు అనుమతులు తప్పనిసరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సమూన్ వెల్లడించారు. అనుమతులు లేకుండా ఎన్నికల ప్రచారాలు చేపడితే ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేస్తామన్నారు. జిల్లాలోని రిటర్నింగ్ అధికారులు, ఎంసిసి అధికారులు, నోడల్ అధికారులు, కంట్రోల్ రూమ్ అధికారులతో నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్‌లో మంగళవారం ఆయన తెలిపారు. నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్న సమావేశాలకు, లౌడ్‌స్పీకర్లకు అనుమతులు తప్పనిసరిగా ఉండాలన్నారు. తాత్కాలికంగా పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసినా, ప్రచారాలకు వినియోగించే వాహనాలకు, వీధుల్లో నిర్వహించే సమావేశాల లౌడ్‌స్పీకర్స్, సభావేదిక /బారికేడ్‌లు ఏర్పాటు చేసినా, అంతర్జిల్లాలలో తిరిగే వాహనాలు, ఇంటింటా ప్రచారానికి, ర్యాలీలకు అనుమతులు తీసుకోవాలని చెప్పారు. అభ్యర్థులు ఒక వాహనానికి నియోజకవర్గంలో తిరగడానికి తీసుకున్న అనుమతి ఆ నియోజకవర్గంలో తిరగడానికి మాత్రమే ఆ వాహనాన్ని వినియోగించాలన్నారు. లౌడ్‌స్పీకర్స్ తో ఉన్న వాహనాలకు, పాంప్లేట్స్ (కరపత్రాలు) పంపిణీకి, బేనర్లు, పార్టీ జెండాలు పెట్టేందుకు, పోస్టర్లు, హోర్డింగ్‌లు ఏర్పాటు చేయాలన్నా అనుమతులు తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. ఆన్ లైన్‌లో అనుమతులు కావాలంటే 48 గంటలు ముందు ఎన్నికల సంఘం వారి లిసువిధలిలో ఏప్ లో గాని, ఆఫ్ లైన్ లో సంబంధిత రిటర్నింగ్ అధికారికి దరఖాస్తు చేసి 24 గంటల్లో అనుమతి పొందవచ్చన్నారు. ఆయా రాజకీయ పార్టీలు గమనించి పార్టీకి సంబంధించిన ఏ కార్యక్రమంకైనా అనుమతులు తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. టెలీ కాన్ఫరెన్స్ లో ఆయా విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కాశీబుగ్గ పోలీసుస్టేషన్‌పై ఉన్మాది వీరంగం

- అద్దాలు పగలుగొట్టి స్టేషన్‌లో బీభత్సవం
- రక్తమోడిన పోలీసుస్టేషన్
- పరుగులు పెట్టిన పోలీసులు

విశాలాంధ్ర -వలాన : సాధారణంగా పోలీసులంటే అన్నీ వర్గాల ప్రజలలు హడలి పోతుంటారు. మందుబాబులు, పేకాట రాయుళ్లు, రౌడీషీటర్లుకు పోలీసుస్టేషన్ అంటే వణుకు. కానీ మంగళవారం ఒక వ్యక్తి తప్పతాగి ఉన్మాదిగా వ్యవహరించడంతో పోలీసులు సైతం భయపడి బయటకు పరుగులు తీసిన సంఘటన చోటు చేసుకుంది. ఆ ఉన్మాది చేసిన పనికి పోలీసులు ఇప్పటికీ కోలుకోలేకపోతున్నారు. ఇంతకీ ఆయన ఏం చేశాడంటే రక్తమోడిన చేతితో పోలీసుస్టేషన్‌కు మంగళవారం మధ్యాహ్నం వచ్చాడు. తనపై బార్‌లో దాడి చేశారని, వారిని కఠినంగా శిక్షించాలని తొలుత కోరాడు.. అనంతరం తనకు న్యాయం చేయాలంటే పోలీసుస్టేషన్‌కు ముందర ఉండే చలువ అద్దాన్ని బలంగా చేతితో కొట్టి పగలగొట్టాడు. తీవ్ర రక్తస్రావం కావడంతో పోలీసుస్టేషన్ అంతా కలియతిరుగుతూ రక్తాన్ని అంతా చల్లడంతో పాటు అడ్డం వచ్చిన కానిస్టేబుల్స్‌పై సైతం పిడిగుద్దులు కురిపించాడు. పోలీసుస్టేషన్‌కు వచ్చిన బాధితులు, 10వ తరగతి పరీక్షా పత్రాలకు వచ్చిన ఉపాధ్యాయులపైనా దాష్టికాన్ని ప్రదర్శించడంతో మొత్తం స్టేషన్‌లో ఉన్న వారంతా హడలిపోయి బయటకు పరుగులు పెట్టారు. చివరకు ముగ్గురు కానిస్టేబుల్స్ ధైర్యం చేసి ఆయనను బలవంతంగా పట్టుకొని పలాస ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కాశీబుగ్గ డెంకివీధికి చెందిన జంగం మణికంఠ అనే యువకుడిగా పోలీసులు గుర్తించి ఆయనపై విచారణ చేపట్టారు. ఈయన కె.టి రోడ్డులో ఉన్న బారులో పూటుగా తాగి అక్కడ వీరంగం సృష్టించాడు. అక్కడ దెబ్బలు తగలడంతో తనకు న్యాయం కావాలంటూ పోలీసుస్టేషన్‌కు చేరుకున్నాడు. ఆయన పరిస్థితిని గుర్తించి మెల్లగా ఆయనను అదుపు చేయడానికి పోలీసులు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో ఈ మందుబాబు ఉన్మాదిగా మారిపోయాడు. చేతికి దొరికిన వస్తువులతో అందరిని హడలెత్తించాడు. అద్దాలు పగలగొట్టి కానిస్టేబుల్స్‌పై దాడికి దిగాడు. ఆయన చేతిపై తీవ్ర గాయమై రక్తమోడుతున్నా వాటితోనే పోలీసుస్టేషన్‌లో తిరగడంతో సిబ్బంది అంతా భయంతో పరుగులు తీశారు. అనంతరం అతికష్టంపై ఆయనను ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇదిలా ఉండగా ఆయన తండ్రి కూడా ఆసుపత్రికి చేరుకొని పోలీసులే తన కుమారుడ్ని కొట్టారని ఆరోపిస్తూ వారిపై కేకలు వేయడంతో పోలీసులు ఆందోళన వ్యక్తం చేశారు. సంఘటన స్థలానికి ఎస్.ఐ వెంకటరావు సిబ్బంది చేరుకొని ఆయనకు వైద్య సహాయం అందించారు.

గోపినాధపురంలో టిడిపి సూపర్ సిక్స్

విశాలాంధ్ర-టెక్కలి : టెక్కలి మేజర్ పంచాయతీ గోపినాధపురంలో టిడిపి సూపర్ సిక్స్ కార్యక్రమం టెక్కలి టీడీపీ మండల నాయకులు, కార్యకర్తలు మంగళవారం రాష్ట్ర తెదేపా అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు టెక్కలి మేజర్ పంచాయతీ గోపినాథ పురంలో గల ప్రతీ కుటుంబాన్ని కలిసి తెదేపా ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అందరూ ఆశీర్వదించాలని మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టెక్కలి మండల అధ్యక్షులు బగాది శేషగిరి రావు,కోళ్ల లవకుమార్, మామిడి రాము, మట్ట పురుషోత్తం సుందరమ్మా, ధవల శ్రీను, సత్తారు మనోజ్ కుమార్, చితారు చంద్రశేఖర్ టెక్కలి మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వంద రోజుల ఉపాధి పనిదినాలు పూర్తిచేయాలి

ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి

విశాలాంధ్ర-కవిటి : గ్రామాల్లో వలసలు నివారించేందుకు ఉపాధి హామీ వేతనదారులకు వంద రోజులు పని దినాలు పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టాలని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి కోరారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలోని మండల మహిళా సమైక్య సమావేశ మందిరంలో క్షేత్ర సహాయకులు,ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హౌసింగ్ నిర్మాణ పనులు, గ్రామాలలో ఉపాధి హామీ వేతనం దారులకు ప్రతి ఒక్కరికి పనులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీవో భాస్కర్ రావు, ఈసీ నెయ్యిల నీలంబర్, టెక్నికల్ అసిస్టెంట్ శ్యాంసుందర్, ముద్దపు దివ్య, క్షేత్రస్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేద జన నేస్తం జగనన్ననే సీఎం చేద్దాం

- ఇంటింటా ప్రచారంలో స్పీకర్ తమ్మినేని

విశాలాంధ్ర-పొందూరు: రాష్ట్ర ప్రజల అభ్యున్నతికి, పేదరికం లేని పాలన చేసే పేద జన నేస్తం జగనన్న నే సీఎం చేద్దామని ఆమదాలవలస నియోజకవర్గ వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ప్రజలను అభ్యర్థించారు. నిరుపేదల కష్టాలను ఎన్నికల ముందు చూసి వారి సమస్యలను పరిష్కరించే దశగా పని చేస్తానని ఇచ్చిన మాట నిలబెట్టుకునే జగనన్నకు మళ్ళీ ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎన్నికల ప్రచారంలోప్రజలను కోరారు.మాట తప్పని జగనన్నను ఆదరించి రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులనుగెలిపించాలని కోరారు.మండల కేంద్రంలో ఆఫీసల్ కోలని, వెంకటేశ్వరనగర్,ముగోడు వారి వీధి, హాస్పటల్ విధుల్లో మంగళవారం ఆయన విస్తృతంగా పర్యటించారు. గడప గడపలు ఆయనకు ఘన స్వాగతం లభించింది. తమ్మినేని నుదుటి విజయ తిలకం దిద్ది, మంగళ హారతులతో ఆయనకు స్వాగతం పలికారు. ఇచ్చిన హామీలన్నీ నిలబెట్టుకుని మీ ముందుకు వస్తున్న జగనన్నను ఆదరిస్తే పేదరికం లేని రాజ్యంగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తుందని హామీలు ఇచ్చారు. నాడు నేడు ఏనాడు కూడా ప్రజల పక్షాన్ని ఉంటూ సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అంకితం చేసే మాట తప్పని మడము విప్పని జగనన్నను ఆశీర్వదించి రామరాజ్య స్థాపనకు తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు కొంచాడ రవణమూర్తి, మాజీ పీఏసీ ఎస్ అధ్యక్షులు గుడ్ల మోహనరావు, ఎంపీటీసీ సభ్యురాలు వడగ పద్మావతి, పొందూరుఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ సభ్యులు అల్లం శెట్టి గిరి, వడగా విశ్వేశ్వరరావు, రాష్ట్ర వాణిద్య విభాగ్ ప్రధాన కార్యదర్శి బండారు జై ప్రతాప్ కుమార్, మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ అనకాపల్లి గోవిందరావు, మహిళా నేత వడగ రమణమ్మ, రాంబిల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నాళ్లకెన్నాళ్లకు..!

-కొత్తగా నిర్మితమవుతున్న గొల్లగండి రహదారి

విశాలాంధ్ర-సోంపేట : ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న ఈ మండలం గొల్లగండి ప్రజల కల ఎట్టకేలకు నెరవేరింది. గొల్లగండి నుంచి బారువ మేజర్ పంచాయతీ మీదుగా సోంపేట మెయిన్‌రోడ్డుకు చేరే గొల్లగండి రహదారి దశాబ్దాలుగా మరమ్మతులు లేక అధ్వాన్న పరిస్థితిలో ఉన్న సంగతి విధితమే. గొల్లగండి, చేపల గొల్లగండి, గొల్లగండి కాలనీ ప్రజలకు మండల కేంద్రానికి చేరుకునేందుకు ఇదే ముఖ్యమైన రహదారి. ఈ పరిస్థితుల్లో రహదారి బాగులేక సుమారు దశాబ్ద కాలంగా చేసిన ప్రయత్నాలకు ఎట్టకేలకు మోక్షం లభించిందని గొల్లగండి సర్పంచ్ నాగం భాస్కరరావు తెలిపారు. రూర్బన్ డెవలప్‌మెంట్ నిధులు సుమారు కోటి 30లక్షల రూపాయలు మంజూరు కాగా గతంలో సాంకేతిక కారణాల వల్ల పక్కారహదారి నిర్మాణానికి అడ్డంకులు ఏర్పడ్డాయి. స్థానిక ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు ఈ విషయంలో చొరవ చూపుతూ జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ ద్వారా చేసిన ప్రయత్నాలు ఎట్టకేలకు ఫలించాయి. రోడ్డు నిర్మాణం జరగడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

విద్యుత్ ఘాతానికి గురై తాపీ మేస్త్రి మృతి

విశాలాంధ్ర-మందస: విద్యుత్ ఘాతానికి గురై తాపీ మేస్త్రి మృతి చెందిన విషాద సంఘటన మందస మండలం సువర్ణ పురం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు మరియు స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. సాలీన గున్నయ్య (40) సువర్ణ పురం గ్రామంలో గృహనిర్మాణ పనులు నిర్వహిస్తున్నారు. ప్రమాదవశాత్తు11కేవీ విద్యుత్ తీగకు తాపీ తగిలి విద్యుత్ ఘాతానికి గురై అపస్మారక స్థితికి వెళ్లిపోయాడు. స్థానికులు108 సమాచారం అందించగా సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని గున్నయ్య మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడు సాలీన గున్నయ్య స్వగ్రామం పలాస మండలం మాకన్నపల్లి కాగా ప్రస్తుతం మందస మండలం బాహడపల్లి గ్రామంలో అత్తవారింట ఉంటూ తాపీ మేస్త్రిగా జీవనం సాగిస్తున్నాడు. జీవనోపాధి నిమిత్తం గృహ నిర్మాణ పనులకు వెళ్లిన గున్నయ్య విద్యుత్ ఘాతానికి గురై విగతజీవిగా మారడంతో కుటుంబ సభ్యులు భోరున విలపిస్తున్నారు. మందస పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో సిఆర్‌పిఎఫ్ జవాన్ మృతి

విశాలాంధ్ర-పలాస: ఆయన ఏడు నెలలు శిక్షణ పొందుతున్న సిఆర్‌పిఎఫ్ జవాను, సెలవులపై వచ్చి మరలా శిక్షణ పొందేందుకు వెళ్లాల్సి ఉంది. ఇంతలో ఇసుక లారీ రూపంలో మృత్యువు కబలించింది. పలాస జాతీయ రహదారి కోసంగిపురం జంక్షన్ వద్ద ఇసుక లారీ చక్రాల కింద పడి సిఆర్‌పిఎఫ్ జవాను చెల్లూరు చిరంజీవి (27) మంగళవారం మృతి చెందారు. కాశీబుగ్గ పోలీసులు, కుటుంబ సభ్యులు కథనం మేరకు సోంపేట మండలం బేసిరామచంద్రాపురం పంచాయతీ జీడిపుట్టుగ గ్రామానికి చెందిన చెల్లూరు చిరంజీవి ద్విచక్ర వాహనంపై అమలపాడులో నివాసముంటున్న తన తాత వాళ్ల ఇంటికి వెళ్తున్న సమయంలో ఎదురుగా వస్తున్న ఇసుక లారీ ఢీ కొనడంతో లారీ క్రింద పడి పోయాడు. శరీరంపై నుంచి చక్రాలు వెళ్లడంతో అపస్మారక స్థితికి చేరుకున్నాడు. అంతకు ముందు తనను కాపాడండి కాపాడండి అంటూ కేకలు వేశారు. ఘటనా జరిగిన వెంటనే 108 అంబులెన్సు సిబ్బంది ఆయనను పలాస ప్రభుత్వాసుపత్రికి తీసుకు వెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడు బీహార్ రాష్ట్రంలో 7 నెలలు క్రితం సిఆర్‌పిఎఫ్ జవానుగా బాధ్యతలు తీసుకున్నాడు. నెల రోజుల పాటు సెలవులు కావడంతో తన తల్లి అన్నపూర్ణ, తాత, కుటుంబీకులతో సరదాగా గడుపుదామని వచ్చి ఇసుక లారీ ఢీ కొన్న ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో ఆయన కుటుంబంలో తీవ్ర విషాదం అలముకుంది. సంఘటన స్థలానికి కుటుంబీకులు, స్నేహితులు చేరుకొని కన్నీరుమున్నీరుగా విలపించారు. ఎంతో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తాడని, కుటుంబాన్ని పోషిస్తాడని అనుకున్న తరుణంగా ఈ విధంగా రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందుతాడని, తాము ఊహించలేకపోయామని కుటుంబ సభ్యులు పెడుతున్న రోధన అంతా ఇంతా కాదు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కాశీబుగ్గ ఎస్.ఐ వెంకటరావు తెలిపారు.

ఇది కాదా నిబంధన ఉల్లంఘన...?

విశాలాంధ్ర-ఆమదాలవలస : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ అధికారులు నియోజకవర్గంలోని రాజకీయ నాయకుల శిలాఫలకాలు, బ్యానర్లు, కటౌట్లు, ఫ్లెక్సీలు కోడ్ వెలువడిన 72 గంటలలో తొల గించారు. అలాగే రాజకియ మహనీయుల విగ్రహాలకు ముసుగులు తొడిగారు. అలాగే పల్లె ప్రాంతాల్లో కొన్నింటిని అధికారులు చూసి చూడనట్టు వదిలేశారు. మండలం లోని కొత్తవలస గ్రామంలో 2013లో 18, లక్షల నాబార్డ్ నిధులతో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో వెటర్నరీ డిస్పెన్సరీ సెంటర్ నిర్మాణాన్ని చేపట్టారు. అందుకుగాను అప్పటి ఎమ్మెల్యే బొడ్డేపల్లి సత్యవతి వేసిన శిలా ఫలకం అది. గ్రామాల్లోని కొన్ని శిలాఫలకాలకు స్టిక్కర్ అంటించినప్పటికీ కొత్తవలస లో మాత్రం ప్రధాన రహదారి పక్కనే ఉన్న ఈ పలకాన్ని మాత్రం అధికారులు విస్మరించారు. పోటీ బరిలో ఉన్న అభ్యర్థులు ఆ ప్రాంతాలకు ప్రచారానికి వెళ్ళినప్పుడు రోడ్డు పక్కనే కనిపించే ఈ శిలాఫలకం కు ఎన్నికల నియమా వళి వర్తించదని పలువురు ప్రశ్నిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యానికి ఈ ఫలకం ఒక నిదర్శనం.

విజయమే లక్ష్యంగా పనిచేయాలి: ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర-జలుమూరు/సారవకోట: ఈనెల 27 నుంచి చేపట్టనున్న ఎన్నికల ప్రచారానికి ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని నరసన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. సారవకోట మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 28న సారవకోటలో ప్రచారాన్ని చేపట్టనున్నామన్నారు. పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ పాల్గొన్నారు.

కొండపోలవలస జట్టుకు మూడో స్థానం

విశాలాంధ్ర-జలుమూరు: పోలాకి మండలంలోని ప్రియాగ్రహారంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న కబడ్డీ పోటీల్లో బైరి జట్టు విజేతగా నిలిచింది. 25 జట్లు పాల్గొన్న ఈ పోటీల ఫైనల్ సోమవారం రాత్రి జరిగింది. తృతీయ స్థానంలో జలుమూరు మండలం కొండపోలవలస జట్టు నిలిచినట్లు యువజన సంఘం నాయకులు తెలిపారు. ఈ మేరకు సర్పంచ్ బెవర నూకరాజు, ఎంపీటీసీ ప్రసాదరావు విజేతలకు బహుమతులు అందజేశారు.

ఘనంగా అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలు



విశాలాంధ్ర-టెక్కలి : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, టెక్కలి నియోజకవర్గ శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలు టెక్కలి పార్టీ కార్యాలయం లో మంగళవారం ఘనంగ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ టెక్కలి మండల అభివృద్ధి కింజరాపు కుటుంబం కే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో టెక్కలి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముందస్తు జాగ్రతలతో మండు వేసవిని అధిగమిద్దాం

- తాగునీటికి ఎటువంటి కొరత లేకుండా ముందస్తు చర్యలు చేపట్టండి
- జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ ఆదేశం

విశాలాంధ్ర-శ్రీకాకుళం: తాగునీటికి ఎటువంటి కొరత లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి, మండు వేసవిని అధిగమిద్దాం, ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా తగు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తాగునీటికి ఎటువంటి కొరత లేకుండా, వేసవి వడదెబ్బ, ముందస్తు చర్యలపై జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్, జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆర్.డబ్ల్యూ.ఎస్. ఎస్.ఇ శ్రీనివాసరావు జిల్లాలో బోర్వెల్లు, పంపులు, రిజర్వాయర్లలో నీటి నిల్వలు తదితర వివరాలు వివ రించారు. జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫెరెన్స్ ద్వారా మండలం స్థాయి అధికారులతో వేసవి ఏద్దడిని అదిగమించేందుకు చేపడుతున్న పనులు పై ఆరాతీశారు. అలాగే జిల్లాలో మండలాల వారీగా నీటి నిలువలకు చేపట్టేపనులపై, సమస్యాత్మక గ్రామాలు పై ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ రానున్న రెండు నెలల పాటు అధిక ఉష్ణోగ్రత్తలు నమోదయ్యే అవకాశం ఉంది. దీనిపై ప్రజలు అత్యంత జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకునేలా అధికారులు అవగాహన కల్పించాలన్నారు. అందులో భాగంగా ఎంపిడివోల ఆధ్వర్యంలో అన్ని మండలాల్లో విరివిగా చర్యలు చేపట్టాలన్నారు. సమస్యలు తెలపాలన్నారు. స్పెర్ పార్ట్స్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. బోర్వెల్లు, పంపులు నిర్వహణ సక్రమంగా జరిగేలా చర్యలు సంబంధిత వివరాలు రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సదుపాయానికి ఎలాంటి కొరత లేకుండా ఆర్.డబ్ల్యూ.ఎస్. అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల పరిధిలోని.. నీటి నిల్వాలు, లభ్యత పై ఆరా తీశారు చలివేంద్రాలు ఏర్పాటు చేసుకునేలా.. మున్సిపల్ అధికారులు బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారిణి నిశాకుమారి, సహాయ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, ఆర్.డబ్ల్యూ.ఎస్. ఎస్.ఇ శ్రీనివాసరావు, జెడ్పి డిప్యూటీ సీఈఓ వెంకట్రామన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి.మీనాక్షి, వంశధార ఎస్ఇ డోల తిరుమల రావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, ఐ.సి.డి.ఎస్, పిడి శాంతిశ్రీ, డిఆర్డిఏ ప్రాజెక్ట్ అధికారి కిరణ్ కుమార్, ఇరిగేషన్ ఎస్.ఇ సుధాకర్, డ్వామా పి.డి. చిట్టీ రాజు, వ్యవసాయ, డీఆర్డీఏ, ఫిషరీస్, పశుసంవర్ధక శాఖ, ఫైర్, పోలీసు అనుబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చక్రధర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే అశోక్

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని బెజ్జిపుట్టుగ గ్రామంలో వేలిసి ఉన్న శ్రీ చక్ర పెరుమాళ్ళ స్వామివారి డోలోత్సవాల్లో భాగంగా ఎమ్మెల్యే బెందాలం అశోక్ శ్రీ చక్ర పెరుమాళ్ల స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే అశోక్ ను ఆలయ అర్చకులు రాజు స్వామి, రాజేష్ స్వామి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పొందల కృష్ణా రావు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు బెందాలం రమేష్, కోర్రాయి వాసు యాదవ్, చినబాబు, లోల్ల శ్రీనివాసరావు, బెందాలం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయాలి

ఎంపిపి ప్రతినిధి ఉదయ్‌కుమార్

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించండని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి, మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజును మళ్లీ గెలిపించాలని ఎంపిపి ప్రతినిధి ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్ కోరారు. మంగళవారం సుంకరజగన్నాదపురం పంచాయతీలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని అన్నారు. వైసీపీ పార్టీ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైసీపీ పార్టీని, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సీదిరి అప్పలరాజును గెలిపించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జి.గున్నమ్మ, ఉపసర్పంచ్ కోదండరావు, డాక్టర్ దున్న క్రిష్ణారావు, దున్న బాలరాజు, చింత రాజు, అట్టాడ గోపిలు పాల్గొన్నారు.

ముగిసిన ఎన్.ఎస్.ఎస్ శిబిరం

విశాలాంధ్ర-కొత్తూరు : వారం రోజుల పాటు గురండి,పాతపాడు గ్రామాల్లో కొత్తూరు శ్రీవేంకటేశ్వర డిగ్రీ కాలేజ్ ఎన్ ఎస్.ఎస్ విభాగం ఆద్వర్యాం వారం రోజులపాటు నిర్వహించిన సేవా కార్యక్రమాలు ముగిసాయి పరిసరాలు పరిశుభ్రత, అక్షరాస్యత సారా వల్ల అనర్థాలు తదితర అంశాలను ఎన్ఎస్.ఎస్ వాలంటీర్లు ప్రజలకు వివరించారు విద్యావైద్యం పై గురండి పాత పాడు గ్రామాల్లో ఇంటింటా వాలెంటర్లు సర్వే జరిపారు ముగింపు సమావేశంలో స్థానిక సర్పంచ్ బోర సింహాద్రి నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు పివోలు హరిప్రసాద్ ఢిల్లీశ్వర్‌రావు శ్రీనివాస్‌లు ఈశిభిరం నిర్వహణకు బాధ్యత వహించారు. గురండి పాతపాడు గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించారని డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ గేదల కృష్ణారావు అన్నారు.

ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలంలో సంతబొమ్మాళి ప్రధాన కేంద్రంలో గల వీధులలో, గోవిందపురం పంచాయతీ పరిధిలో గల గ్రామాలలో ఓటర్లుకు ఓటు వినియోగం,అవస్యకతపై మంగళవారం అధికారులు, ఉద్యోగులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వల్లేవలస పోలింగ్ కేంద్రాలలో కల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ జి. సత్యనారాయణ, ఎంసిసి టీం స్పెషల్ ఆఫీసర్ వి. వెంకటేశ్వర్లు, వెలుగు ఎపిఎం సూర్యనారాయణ, సిసి పద్మ, విఆర్వోలు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వైసీపీని గెలిపించాలి

వైసీపీ ఇంటింటికి ప్రచారంలో ఎంపీటీసీ తెప్పల

విశాలాంధ్ర-మందస: మండలం దున్నువూరు ఎంపీటీసీ తెప్పల ఉమాపతి, పార్టీ అధ్యక్షుడు పందిరి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మంగళ వారం నిర్వహించిన వైసీపీ ఇంటింటికి ప్రచారం కార్యక్రమంలో డా.వై.యస్.ఆర్ ఉద్యాన యూనివర్సిటీ బోర్డ్ మెంబెర్ బత్తిని లక్ష్మణ్, పిఏసియస్ చైర్మన్ సోర్ర ఢిల్లీశ్వర్,క్లస్టర్ ఇంఛార్జి దున్న హరిక్రిష్ణ,మాజి ఎంపీటీసీ ఎమ్.కృష్ణారావు పాల్గొన్నారు. మంత్రి డా.అప్పలరాజు పలాస నియోజకవర్గములో గత 5 ఏళ్లలో చేసిన అభివృద్ధి కార్యక్రమాల కరపత్రాలను పంపిణి చేశారు. దుమ్ముూవాళ్లూరు, పందిరిఊరు, గెడ్డఊరు, పితాలి, మోగిలిపాడు గ్రామంలోని ప్రతీ ఇంటికి వెళ్లి సీఎం జగనన్న, మంత్రి అప్పలరాజు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు.రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఎమ్మెల్యే,ఎంపీ అభ్యర్థులకి చెరొక ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ వంక ఢిల్లీశ్వర్ రావు,కునే కోదండరాం, జి.రామస్వామి, యస్.అప్పారావు, పి.గోపాల్, పి.శ్రీను, దేశయ్య, నాగేశ్వరరావు, బి.జీవన్,ఢిల్లీశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ రాజ్యం సీఎం జగన్‌మోహనరెడ్డితోనే సాధ్యం

- మేమంతా సిద్ధం బస్సుయాత్ర విజయవంతం కావాలి

- కళింగ వైశ్య, భేరి వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు

విశాలాంధ్ర-అరసవల్లి: రాష్ట్రంలో సంక్షేమ రాజ్యం కొనసాగాలంటే ఆదర్శవంతమైన పాలన అందించిన సీఎం జగన్‌మోహనరెడ్డితోనే సాధ్యమని కళింగ వైశ్య, భేరి వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న మేమంతా సిద్ధం బస్సుయాత్ర విజయంతం కావాలని కోరుతూ రామలక్ష్మణ్‌లోని జంక్షన్‌లోని దుర్గా మహాలక్ష్మీ దేవాలయంలో అంధవరపు సూరిబాబు ఆధ్వర్యంలో రాజ్యశ్యామల మూలమంత్ర సహిత దుర్గా సంపుటిత హెూమం ఆలయ ప్రధానార్చకులు తెన్నేటి సునీల్‌శర్మ నిర్వహణలో మంగళవారం నిర్వహించారు. ఈ యాగం అనంతరం సూరిబాబు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు, బలహీన, మైనార్టీ వర్గాల అభ్యున్నతికి, అభివద్ధి అహర్నిశలు పనిచేసిన గొప్ప మానవతావాది జగన్‌మోహనరెడ్డి అని అన్నారు. మ్యానిఫెస్టోలోని హామీలను 98.5 శాతం నెరవేర్చిన గొప్ప దార్శనీకుడు అని కొనియాడారు. డిబీటీ ద్వారా రెండు లక్షల 64వేల కోట్ల రూపాయలను ప్రజలకు సంక్షేమం ద్వారా అందించిన గొప్ప ఆదర్శవంతమైన ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి అని పేర్కొన్నారు. ఈ యాత్ర విజయవంతం కావాలని కోరుతూ రాజ్యశ్యామల మూలమంత్ర సహిత దుర్గా సంపుటిత హెూమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ యాగం ద్వారా దుర్గా మహాలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో వైసిపి నుంచి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీచేస్తున్న వారంతా విజయం సాధించడం ఖాయమని తెలిపారు. ఈ బస్సు యాత్ర ద్వారా అలాగే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గెలిచి వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఐదేళ్లలో చేపట్టనున్న సంక్షేమ, అభివద్ధి పథకాల గురించి వివరించనున్నారని చెప్పారు. అన్ని రంగాల్లోనూ దేశంలోనే రాష్ట్రాన్ని ముందంజలో నిలిపిన గొప్ప పాలనాదక్షుడు జగన్‌మోహనరెడ్డి అని పేర్కొన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేయనున్న లోక్ సభ, శాసన సభ అభ్యర్థులకు ఈ యాగం ద్వారా ఉషస్సు, యశస్సు అందాలని కోరారు. ఈ యాగంలో వైసీపీ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ గొండు కష్ణ, శ్రీశయన సంఘం కార్పొరేషన్ చైర్మన్ డో వీ దో వ్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎంవి పద్మావతి, అంబటి శ్రీనివాస రావు, వైస్ చైర్‌పర్సన్ చల్లా అలివేలు మంగ, సుంకరి కృష్ణ, చిట్టి జనార్ధన్ , కోణార్క్ శ్రీను, పొన్నాడ రుషి, మూకళ్ల తాతబాబు, అంధవరపు సంతోష్, అంధవరపు ప్రసాద్, బిర్లంగి రామ్మోహన్, మండవిల్లి రవి, మర్చంట్ నేవీ సాహుకారి నాగేశ్వరరావు, గుంట జ్యోతి, పడపాన సుగుణరెడ్డి, గంగు శారద, గుడ్ల మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

హోమం చేస్తున్న వైసీపీ నాయకులు

కళారంగంలో కలికితురాయి కుమార్‌నాయక్

రంగస్థలంలో రాణిస్తున్న బహుముఖ ప్రజ్ఞాశాలి

నేడు ప్రపంచ రంగస్థలం దినోత్సవం

విశాలాంధ్ర-మందస : భారతీయ సాహిత్యం నుండి పుట్టిన రమనీయ వాక్యం "కావ్యేసు నాటకం రమ్యం" జీవితమే ఒక రంగస్థలం అయితే అందులో ప్రతి మనిషి ఒక పాత్రధారుడే .హెలెన్ స్కి జాతీయుడైన ఆర్వి కివిమా 1961 మార్చి 27న వియాన్నాలో మొట్ట మొదటిసారి "ప్రపంచ రంగస్థల దినోత్సవం" పేరిట ఒక వేడుక జరిపాడు. నాటి నుండి రంగస్థలానికి ప్రపంచ దేశాలు అమలుకు శ్రీకారం చుట్టాయి. కళామతల్లి సేవలో నిమగ్నమైన కుమార్ నాయక్ ఒక సామాన్య రైతు కుటుంబంలో 1961 లో జన్మించారు. రాజనీతి శాస్త్రము బీసామాజిక శాస్త్రము లో డబల్ ఎం .ఏ .నందు పట్టభద్రుడై నారు. జానపదుల జాడ నేడు యాడున్నదో అను అంశంపై రీసెర్చ్ చేసి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. తన 14 వ ఏట 9వ తరగతి చదువుతున్న సమయంలో కోయడాన్స్ ట్రూపులో చేరి కాలి అందియలకు మువ్వలు కట్టారు .కోలాటంబీ చెక్కభజనలు బీనందన్న బీగ్రామ దేవత ఉత్సవాలు బీసంక్రాంతి పండగ లో పగటి వేషాలతో ప్రారంభమైన కళారంగ ప్రస్థానం నేడు నటుడిగా బీదర్శకునిగాబీ సందర్భొచిత రచయితగాబీ న్యాయ నిర్ణేతగా బీకళామతల్లి సేవలో ఉన్నారు. సన్నాసోడి పెళ్ళాంబీ జాలారి జంగమయ్యబీ సూరి గాడికి చదువొచ్చే బీ కంచం కాదంటుందిబీ సదువు రాని సర్పంచ్ బీ లంకె బిందెలో లక్మాయి పిక్కబీ కోయదొర కొంటె దంపతులు బీ చిలక జోస్యంబీ సోది చెబుతానుబీ భైరవకోనబీ చీడపురుగులుబీ కొత్త చిగురుబీ నాటు మందు బీ పిడికిలి బీ విజన్ 420 బీ ట్రీట్మెంట్‌బీ నీతి నీ స్థానం ఎక్కడ? బీ కొడుకు పుట్టాలా? బీ దాడిబీ నాటికలు నాటకాల లో నటునిగా బీదర్శకునిగాబీ ప్రతిభ కనబరిచారు.

పలు కళా సంస్థల్లో కుమార్ నాయక్

కళలను, కళాకారులను, కళారూపాలను, కళాఖండాలను, సాహిత్యాన్ని, సంస్కృతిని, కాపాడాలని ప్రోత్సహించాలని పోషించాలనే ఉద్దేశంతో పలు కళా సంస్థలను స్థాపించి వివిధ హెూదాల్లో నేటికీ తన వంతు సేవలు అందిస్తున్నారు. ఏపీ జానపద కళాకారుల సంఘంబీ విశాఖరత్న కళాపరిషత్‌బీ ఒడియా కళాకారుల సంఘంబీ ఇండియన్ కల్చరల్ అసోసియేషన్‌బీ శ్రీకాకుళ రంగస్థల కళాకారుల సమాఖ్యబీ గ్రామీణ కళాకారుల సంక్షేమ సంస్థ బీక్రాంతి ఆర్ట్స్ బీపవనపుత్ర నాట్య కళామండలి బీనవజ్యోతి ఆర్ట్స్ బీభూలోకమ్మ ఆర్ట్స్‌బీరంగం ప్రజా సాంస్కృతిక వేదిక బీదాసరి కల్చరల్ అకాడమీ బీశ్రీశ్రీ కళావేదిక బీఉషోదయ కళామండలిబీ సిక్కోలు జానపద సాహిత్య కళావేదికబీ నటరాజ కళా నికేతన్‌బీ లలితకళారంజని బీగురజాడ నాటక కళా సమితి బీకళింగ సీమ జానపద కళావేదికబీ కారుణ్య ఆర్ట్స్ క్రియేషన్‌బీ సహజ కళా సంస్థ బీజానపద కెరటాలు మొదలగు కళా సంస్థలలో వ్యవస్థాపకునిగాబీ గౌరవాధ్యక్షునిగా బీప్రధాన కార్యదర్శిగాబీ అధ్యక్షునిగాబీ సలహాదారునిగా బీసభ్యునిగా నేడు సేవలు అందిస్తూనే ఉన్నారు. కళా రంగంలో నిరంతర సేవలకు గాను రాష్ట్ర బీజాతీయబీ అంతర్జాతీయ స్థాయిలో గల పలు కళా సంస్థలు కళా రత్నబీ జానపద రత్నబీ కళా సవ్యసాచిబీ కళా తేజ%శీ%బీ కళా శారధి బీగురు శ్రేష్ఠ బీతెలుగు భాషా శ్రీ బీసరస్వతి జ్ఞానపీఠ్‌బీ బిరుదులను ఇచ్చి సత్కరించాయి. భిలాయి వాణి కల్చరల్ మ్యాగజైన్ భిలాయ్ (ఛత్తీస్ ఘడ్) నిఖిల్ కళాకార్ సంఘ్ బెరహంపూర్ (ఒడిస్సా)మనోరంజని సాంస్కృతిక సంస్థ హైదరాబాద్ (తెలంగాణ) జగదీశ్వర నాట్య కళామండలి హైడో (అండమాన్) మూన్ క రాత్ క ల్చరల్ అకాడమీ కలకత్తా (వెస్ట్ బెంగాల్)గోపికృష్ణ ఆర్ట్ థియేటర్ విజయవాడ (ఆంధ్ర ప్రదేశ్)జాతీయ సంస్థ అయిన ఇండియన్ ఫిలిం మేకర్స్ అసోసియేషన్ బీఅంతర్జాతీయ సంస్థలైన శ్రీశ్రీ కళావేదిక బీఆంధ్ర సారస్వత పరిషత్ బీవారు ప్రశంసా పత్రాలను అందజేశారు.

ప్రముఖుల చేతుల మీదుగా

నాగాలాండ్ గవర్నర్ లా. గణేషన్ బీఒడిస్సా ముఖ్యమంత్రి గిరిధర్ గమంగోబీఅవధాని బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మబీ స్వాతంత్ర సమరయోధుడు వావిలాల గోపాలకృష్ణయ్యబీ ప్రముఖ వాగ్గేయ కళాకారుడు యుద్ధ నౌక గద్దర్ బీ అప్పటి శ్రీకాకుళం కలెక్టర్ బి.డి .దానంబీ అనిల్ చంద్ర పునేట బీఉమ్మడి రాష్ట్ర మంత్రివర్యులు తమ్మినేని సీతారాం బీవల్లె రఘునాథ్ రెడ్డి బీగౌతు శ్యామసుందర శివాజీబీ నేటి మంత్రివర్యులు సిదిరి అప్పలరాజుబీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఆధునిక యుగము లో ప్రాచీన కళలు కనుమరుగవుతున్నాయని వాటిని పరిరక్షించవలసిన బాధ్యత నేడు కళాకారులకుబీ కళ సంస్థలకుబీ ప్రభుత్వాలకుబీ ఉన్నదని భావితరాలకు మన సంప్రదాయాలను బీకళా సంపదను అందివ్వాలని కోరుతున్నాను.

- డాక్టర్ .కుమార్ నాయక్

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఏ.పీ .జానపద కళాకారుల సంఘం

సత్యసాయి స్కిల్ డెవలప్మెంట్ కార్యాలయం నేడు ప్రారంభం

సత్యసాయి బృందావనం మందిర కన్వీనర్ ప్రసాదరావు

విశాలాంధ్ర -అరసవల్లి: నిరుద్యోగ యువతీ యువకులకు నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పనలో భాగంగా ఈనెల 27న సత్యసాయి స్కిల్ డెవలప్మెంట్ శాశ్వత భవనాన్ని ప్రారంభించనున్నట్టు సత్యసాయి బృందావనం కన్వీనర్ ఎ ప్రసాదరావు అన్నారు. నగరంలోని బ్యాంకర్స్ కాలనీలో ఉన్న సత్య సాయి బృందావనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బృందా వనం మందిర కన్వీనర్ ప్రసాదరావు మాట్లాడారు. ఇప్పటికే సక్సెస్ సేవా సమితి ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శాశ్వత స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా నిరుద్యోగ యువతకు పూర్తిస్థాయిలో శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత వినియోగించుకోవాలని కోరారు. 27న నిర్వహించనున్న కార్యక్రమానికి అధిక సంఖ్యలో సత్యసాయి భక్తులు, యువత, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వి చిట్టిదాసు, పి మల్లేశ్వరరావు, డోకి జనార్దన్ రావు తదితరులు పాల్గొన్నారు.

స్కిల్‌డెవలప్‌మెంట్ కరపత్రం విడుదల చేస్తున్న ప్రసాదరావు

పలువురు టీడీపీ నాయకులను కలిసిన అభ్యర్థి ఎంజీఆర్

విశాలాంధ్ర-కొత్తూరు : తెలుగుదేశం పాతపట్నం అభ్యర్థి మామిడి గోవింద రావు మండల కేంద్రం కొత్తూరు లో పలురు టీడీపీ నాయుకులును కలిసి తనకు ఓటువేసి గెలిపించాలని కోరారు. కర్లెమ్మ,సర్పంచ్ లోతుగెడ్డ భగవాన్ దాస్ నాయుడు, కర్లెమ్మ మాజీ సర్పంచ్ యెద్దు కన్నంనాయుడు, టీడీపీ మండల మాజీ అధ్యక్షలు మాతల గాంధీ, పార్టీ సీనియర్ నాయకులు పెద్దిని కులశేఖర, మాజీ ఎంపీటీసీ. చోడవరపు జోగినాయుడు, పార్టీ దళిత నాయుకులు టీ.తిరుపతిరావు, దిర్గాసి జమ్మయ్య మాస్టర్ జి.సింహాచలం. కళింగ వైస్య సంఘం నాయుకులు పెద్దిని అమర్ నాథ్, తదితరులను మర్యాదపూర్వకంగా కలిసి టీడీపీ అభ్యర్థిగా ఉన్న తనను ఓట్లు వేసి గెలిపించాలని వారిని ఎంజీఆర్ అభ్యర్థించారు. అనంతరం వసప గ్రామం వెళ్లి అక్కడ మాజీ సర్పంచ్ వలరౌతు వెంకటరావు, అడ్వకేట్ వి.సుధాకర్‌లను మర్యాద పూర్వకంగా కలిసి తనకు సహకరించాలని కోరారు. టిడిపి అభ్యర్థి ఏంజిఆర్ వెంట. మెలియాపుట్టి మాజీ ఎంపీపీ సలాన మోహనరావు, కొత్తూరు టీడీపీ మండల పూర్వ కన్వీనర్ యెద్దు దాస్‌నాయుడు, ఏ.దశరథరావు తదతరులున్నారు.



ఘనంగా అచ్చంనాయుడు జన్మదినోత్సవం

విశాలాంధ్ర-సంతబొమ్మాలి: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు జన్మదినోత్సవం మంగళవారం రుంకు హనుమంతపురం పంచాయతీలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు రుంకుహనుమంతపురం పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు టంకాల రామారావు, ఎన్ని గౌరనాయుడు ఆధ్వర్యంలో బర్తడే కేక్ ను కట్ చేసి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు పంచిపెట్టినట్లు తెలిపారు. అలాగే కోటబొమ్మాలి మండలం పిఏసిఎస్ చైర్మన్ కింజరాపు హరివరప్రసాదరావు జన్మదినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

శాడిస్టుల పాలనకు చరమగీతం పలకండి

- శంఖారావ ప్రచారంలో కూన రవి కుమార్

విశాలాంధ్ర-పొందూరు : రాష్ట్రంలో అవినీతి, అక్రమాలు, దోపిడీ దూరంగతాలకు కేరాఫ్ అడ్రస్‌గా జగన్ రెడ్డి ప్రభుత్వంనకు కాలం చెల్లే దగ్గర పడే రోజులు ఆసన్నమైందని, ఆంధ్ర ప్రజలంతా ఈ చాడిస్టు పాలనకు చరమగీతం పలకాలని ఆమదాలవలస నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కూన రవికుమార్ మండలం లోలుగు గ్రామంలో మంగళవారం నిర్వహించిన శంఖారావం పేరుతో ఎన్నిక ప్రచారంలో పాల్గొన్న సందర్భంగా ప్రజలకు వెల్లడించారు. లోలుగులో కూన రవికుమార్ కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పురవీధుల్లో ఇంటింటా రవికుమార్‌కు నుదుట తిలకం దిద్ది, హారతులతో స్వాగతం పలికారు. మండుటెండెలను సహితం లెక్కచేయకుండా అభిమానులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వందలాదిమంది టిడిపి, బిజెపి, జనసేన జెండాలను చేత బూని రాష్ట్ర ప్రభుత్వ అవినీతి అక్రమాలపై నిలదీస్తూ హెూరెత్తిన నినాదాలు చేశారు. జగన్ రెడ్డి దుష్పరిపాలన ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు ఆగదు ఆగదు పోరాటమంటూ కార్యకర్తలు చేస్తున్న నినాదాలకు మంచి స్పందన ఏర్పడింది. శంఖారావ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చిగుల పల్లి రామ్మోహనరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ అన్నెపు రాము, మండల పార్టీ ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి నాయుడు, సిపాన శ్రీరంగా నాయకులు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శివండాన మురళి, తదితరులు పాల్గొన్నారు.

రైతులపై ఎలుగు దాడి చేయకుండా చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర-పలాస: ఉద్దాన ప్రాంతం జీడి తోటల్లో ఎలుగు బంట్లు సంచరిస్తున్నాయని, ఇప్పటికే ఎంతో మంది ఎలుగు దాడిలో మృతి చెందారని, రైతులపై ఎలుగు దాడి చేయకుండా చర్యలు చేపట్టాలని రైతాంగ సమస్యల సాధన కమిటీ, బొడ్డపాడు యువజన సంఘం నాయకులు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. మంగళవారం పలాస ఆర్డీవో కార్యాలయంలో రైతాంగ సమస్యల సాధన కమిటీ, బొడ్డపాడు యువజన సంఘం ఆధ్వర్యంలో ఆర్డీవో భరత్ నాయక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలుగుబంట్లు దాడుల్లో చనిపోయిన వారికి ప్రభుత్వం పది లక్షలు, గాయపడిన వాళ్లకి ఐదు లక్షలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎలుగు బంట్లు దాడుల నుండి ప్రజలను రక్షించి తగు నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. రైతులు పండించే పంటలను నాశనం చేస్తున్నా వన్యప్రాణులు (అడవి పందులు) నుండి రక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఉద్దాన ప్రాంతంలో జీడి రైతులు ఎలుగు బంట్లుకు బలైపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అడవి ప్రాంతాల్లో సంచరించే ఎలుగుబంట్లు జనావాసాల మధ్యకు వచ్చి అనేకమంది పై దాడి చేసి చంపడమే కాకుండా పదుల సంఖ్యలో రైతులను గాయపరుస్తుంటే సంబంధిత అధికారులు గానీ ప్రభుత్వం గానీ ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దారుణ మన్నారు. వినతి పత్రం అందజేస్తున్న వారిలో పుచ్చ దుర్యోధన, దాసరి శ్రీరాములు, గుణవంతు, తామడ రామారావు, తామడ గంగయ్య, ఎం ధర్మారావు, తామడ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

కోట ఆవరణలో అనారోగ్యంతో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-మందస: మందస రాజా వారి కోట ఆవరణలో వ్యక్తి మృతి చెంది పడి ఉన్న సంఘటన చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. సాహూ సింహాచలం(35) బయట చెత్త ఏరుకొని స్క్రాబ్ షాపుకు అమ్ముతూ మరియు రాజా వారి కోట ఆవరణలో పబ్లిక్ టాయిలెట్స్ శుభ్రపరుస్తూ వాటితో వచ్చిన ఆదాయంతో ఒంటరిగా జీవిస్తున్నాడు. ఇతనికి వివాహం జరిగి వేరుగా ఉంటున్నాడు. సోమవారం పబ్లిక్ టాయిలెట్స్ ఆవరణలో మృతి చెంది పడి ఉండడాన్ని స్థానికులు గమనించారు. సరైన ఆహారం లేకపోవడం, మద్యానికి బానిస కావడం వల్ల అనారోగ్యంతో మృతి చెంది ఉండవచ్చని భావిస్తున్నారు. మందస ఎస్సై బి అనిల్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు ఆరా తీస్తున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేశారు.

ఘనంగా లక్ష్మీ నృసింహ స్వామి వారి కళ్యాణం

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని బల్లి పుట్టుగ గ్రామంలో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారి కళ్యాణం గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం కుసుంపురం గ్రామానికి చెందిన మోహన్,పావని దొళాయి దంపతులు చేతుల మీదుగా స్వామీ వారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందు గా స్వామీ వారి ఉత్సవ విగ్రహాలను తిరువీధుల్లో మేళతాళాలతో ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆలయం వద్దకు చేరుకొని అమ్మవారికి, స్వామివారికి అర్చకులు ఘోదధోరో,పురోహితులు రఘు పంతులు ఆధ్వర్యంలో స్వామీ వారి కల్యాణం నిర్వచించారు. అలాగే స్వామీ వారి చరిత్రను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సద్దుమణిగిన పోలీస్ వివాదం

విశాలాంధ్ర-సోంపేట/కంచిలి: కంచిలి మండలం జాడుపూడి పంచాయతీ గొల్లపుట్టుగ గ్రామంలో సోమవారం రాత్రి కంచిలి ఎస్సై రాజేష్ పక్కనే ఉన్న ఆర్.బెలగాం పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి మద్దిల ఈశ్వరరావుల మధ్య నెలకొన్న వివాదం మంగళవారం మధ్యాహ్నానికి ఎట్టకేలకు సద్దుమణిగింది. సోమవారం రాత్రి చోటు చేసుకున్న వివాదం పట్ల ఆర్.బెలగాం గ్రామస్తులతో పాటు ఈశ్వరరావు సామాజిక వర్గీయులైన యాదవ సంఘాల ప్రతినిధులు మంగళవారం ఉదయం నుంచి ఆందోళనకు సిద్ధమయ్యారు. ఇందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే కొన్ని నెలల క్రితం గొల్లపుట్టుగ అబ్బాయికి బెలగాం పంచాయతీ అమ్మాయికి జరిగిన వివాహం ఆదిలోనే అడ్డం తిరిగింది. అమ్మాయి వేరొక అబ్బాయిని ప్రేమించడం వారిద్దరు మొదట జరిగిన పెళ్లిని తిరస్కరించి ఒక్కటవ్వడంతో ఆ రెండు కుటుంబాల మధ్య తీవ్ర విభేధాలు తలెత్తాయి. ఈ పరిస్థితుల్లో ఆయా గ్రామాల పెద్దలు ఈ వివాదంలో జోక్యం చేసుకుని ఇరు కుటుంబాల మధ్య జరిగిన తప్పొప్పులను సర్దుబాటు చేసే విషయంలో సోమవారం రాత్రి చిన్నపాటి వాగ్వివాదం పెద్దలకు బాధితులకు మధ్య నెలకొంది. ఈ నేపథ్యంలో ప్రేమ వివాహం చేసుకున్న అమ్మాయి కంచిలి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో కంచిలి ఎస్సై రాజేష్ కానిస్టేబుల్స్‌తో కలిసి అక్కడకు చేరుకున్నారు. వివాదాన్ని సద్దుమణిగించే కార్యక్రమంలో ఎస్సై తనదైన రీతిలో ప్రయత్నించి ఇరువర్గాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడే ఉన్న కొంత మంది పెద్దలకు ఎస్సైకు మధ్య మాటామాటా పెరగడంతో ఎస్సై రాజేష్ సర్పంచ్ ప్రతినిధి అయిన ఈశ్వరరావుపై చేయి చేసుకున్నట్లు స్థానికులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆయా గ్రామస్తులు, యాదవ సంఘాల పెద్దలు ఏకమై ఎస్సై తీరును నిరసించారు.

అరాచక పాలనను సాగనంపుదాం

ఎమ్మెల్యే అశోక్ సతీమణి నీలోత్పల

విశాలాంధ్ర-కవిటి: గత ఐదేళ్లలో వైఎస్ఆర్సిపి అరాచక పాలన సాగనంపుదామని ఎమ్మెల్యే అశోక్ సతీమణి నీలోత్పల అన్నారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని కుసుంపురం గ్రామంలో బాబు షూరిటీ, భవిష్యత్ గ్యారంటీ, సూపర్ సిక్స్ పథకాలు పై ప్రచార కార్యక్రమం జనసేన ఇచ్ఛాపురం ఇన్చార్జ్ దాసరి రాజుతో కలిసి చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేశారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుపై స్థానిక శాసనసభ్యులుగా డాక్టర్ బెందాళం అశోక్ ను శ్రీకాకుళం జిల్లా పార్లమెంట్ సభ్యులుగా కింజరాపు రామ్మోహన్ నాయుడు ను రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి వెళ్లి కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, కుసుంపురం గ్రామపంచాయతీ జనసైనికులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్లు,కేఎస్ ఎస్, సభ్యులు వివిధ అనుబంధ సంస్థలు, స్థానిక గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పిస్తున్న టీడీపీ నాయకులు

అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

- స్వతంత్ర అభ్యర్థి సువ్వారి గాంధీ

విశాలాంధ్ర-ఆమదాలవలస: అవకాశం ఇస్తే ఆమదాలవలస ను అభివృద్ధి చేసి చూపిస్తా నని స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయనున్న సువ్వారి గాంధీ ప్రజలను కోరారు. మంగళవారం మండలం లోని కొత్త వలస గ్రామం లో సువ్వారి టీమ్ సభ్యులతో కలసి ఇంటింట ప్రచారం లో బాగంగా తనకు ఒక్క అవకాశం ఇస్తే నియో జక వర్గాన్ని అభివృద్ధి పథం లో నడిపిస్తా నని ఓటర్లను అభ్యర్ధించారు. దశాబ్దాల కా లం నుండి నియోజకవర్గంలో కుటుంబ రాజకీయాలు చేస్తున్న ఇరువురు నాయకులు యువతకు ఏమి చేసారో చెప్పాలని డిమాం డ్ చేసారు. నియోజకవర్గం లోని యువత ఉద్యోగ ఉపాధి కోసం సుదూర ప్రాంతాలకు తరలి వెళ్లడం మన దౌర్భాగ్యమని ఆవేదన వ్యక్తం చేసారు. మాటిస్తే కట్టుబడి పని చేసే తత్వం మాలో ఉందని అందుకు ఉదాహరణగా తొలగించిన పింఛన్లను పోరాడి తెచ్చిన అంశాన్ని గుర్తు చేశారు. నియోజక వర్గం లో ఉన్న ఒక్క గానొక్క చక్కెర కర్మా గారాన్ని మూసి వేయించి నేడు అదే చక్కెర కర్మాగారాన్ని ఎన్నికల హామీ గా తెరిపిస్తా మని ఇరువురు నాయకులు చెప్పడం ఎన్నికల తర్వాత చక్కెర కర్మాగారం సంగతిని పట్టించు కోకపోవడం ఎంతవరకు సమంజ సమో నియోజకవర్గం లోని విజ్ఞులైన ప్రజలు ఆలోచించా చిన్నబాబు లని గాంధీ కోరారు. ఇప్పటికైనా ఉత్తుత్తి హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్న ఇరువురు నాయకులకు ప్ర జలు బుద్ధి చెప్పాలని కోరారు. కుటుంబ రాజకీయాల నేపథ్యంలో వీరి చీకటి ఒప్పం దాల ద్వారా ప్రజలను మభ్యపెడుతూ మని బూసిమారేడు కాయచేస్తున్నారని దుయ్య బట్టారు. ఈ కార్యక్రమం లో ఈయనతో పాటు జిల్లా మాజీ గ్రంధాలయ సంస్థ చైర్పర్సన్ సువ్వారి సువర్ణ, పొందూరు మాజీ ఎంపీపీ సువ్వారి దివ్య, బొడ్డేపల్లి మన్మధ రావు, రాజేష్, దవల రాజారావు, కూన పైడి నాయుడు, గురుగుబెల్లి శ్రీనివాసరావు, పేడాడ వైకుంఠ రావు, పేడాడ పూర్ణ రావు, నేతాజీ రాజశేఖర్ మరియు స్థానిక నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధర్మానలో ఓటమి భయం

- మా అందరి జెండా అజెండా ఒక్కటే టీడీపీ, జనసేన, బిజెపీ కూటమి గెలుపు... వైసీపీ ఓటమి

- కూటమి అసెంబ్లీ అభ్యర్థి గొండు శంకర్

విశాలాంధ్ర-అరసవల్లి: మంత్రి ధర్మాన ప్రసాదరావులో ఓటమి భయం మొదలైంది... అందుకే తన అనుకూల మీడియాలో తెలుగుదేశం పార్టీలో చిచ్చు పెట్టి లబ్దిపొందాలని చూస్తున్నారని తెలుగుదేశం- జనసేన- బిజెపీ కూటమి అసెంబ్లీ అభ్యర్థి గొండు శంకర్ అన్నారు. నగరంలోని విశాఖ ఎ కాలనీలో ఉన్న తన నివాసంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అంతా నా కుటుంబమేనని అందరం కలసి ఒక్కతాటిపై నిలిచి పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మా మధ్య చిచ్చుపెట్టి మమ్మల్ని విడగొట్టి తన ద్వారా విజయం పొందాలని ధర్మాన ప్రసాదరావు ఆశిస్తున్నారని ఇది ఎప్పటికీ జరగదన్నారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ క్యాడర్ అంతా ఒక్కటిగానే ఉందని మా అందరి జెండా అజెండా ఒక్కటే తెలుగుదేశం, జనసేన, బిజెపీ కూటమి గెలుపు... వైసీపీ ఓటమేనని పేర్కొన్నారు. అందరినీ కలుపుకొని వెళ్లడమే ఇప్పుడు తన ముందుకు లక్ష్యమని తెలిపారు. తాను ఏనాడూ పార్టీ నాయకులపై, కార్యకర్తలపై హుకుంజారీ చేయలేదని ఇది ధర్మాన వ్యూహమని గ్రహించాలని ప్రజలను కోరారు. జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసు కుంటూ తాను ప్రచారంలో దూసుకు పోతుండడంతో ధర్మాన ప్రసాదరావు వెన్నులో వణుకు పుడుతోందని అన్నారు. అందుకే సింగుపురంలోని కళింగ కోమట్లను బలవంతంగా తీసుకెళ్లి కండువాలు వేసి తన బలంగా చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ధర్మాన ప్రసాదరావు మాదిరిగా తాను ఎవ్వరినీ భయపెట్టడం లేదని ఆ సామాజిక వర్గాల అభ్యున్నతి కోసం తాను కట్టుబడి ఉన్నానని చెప్పారు. ధర్మానలా ఎన్నికల ముందు రాజకీయాలు చేయడం తనకు తెలియదనని నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్నానని వివరించారు. గత కొన్నేళ్లుగా నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకున్నానని, తాను గెలిచిన వెంటనే అందరి సమస్యలను పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తానని చెప్పారు. మూడు పార్టీల కార్యకర్తలు, నాయకుల నుంచి వస్తున్న సహకారం ఎప్పటీ మరిచిపోలేనని, అందరూ సహకారంతో కూటమి అభ్యర్థిగా అఖండ విజయం సాధించి తీరుతామని ఈ సందర్భంగా చెప్పారు.



వైఎస్సార్సీపీ అభ్యర్థులకు పట్టం కట్టండి

ఎంపీపీ ప్రతినిధి ఉప్పరపెల్లి

విశాలాంధ్ర- వజ్రపుకొత్తూరు: వైఎస్సార్సీపీ అభ్యర్థులకు పట్టం కట్టాలని ఎంపీపీ ప్రతినిధి ఉప్పరపెల్లి ఉదయ్ కుమార్ అన్నారు. సోమవారం సుంకర జగన్నాధపురం లో ఇంటింటికి వైఎస్సార్సీపీ నాయకులు ప్రచారం చేపట్టారు.ఎమ్మెల్యే ,ఎంపీ అభ్యర్థులుగా డాక్టర్ సీదిరి అప్పలరాజు , పెరాడ తిలక్ పోటీ చేస్తున్నారని ఫ్యాన్ గుర్తు పై ఓట్ వేసి వారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.జగన్ ప్రభుత్వ హయాంలో పేద ప్రజలకు ఎంతో మేలు జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ దున్న బాలరాజు,మాజీ సర్పంచ్ గున్నమ్మ,వైఎస్సార్సీపీ నాయకులు డాక్టర్ దున్న కృష్ణ రావు, కొల్లి జోగారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ భగవద్గీత పారాయణం చేయాలి

విశాలాంధ్ర-జలుమూరు/సారవకోట: మానవుడు నిత్య జీవితంలో ఎదుర్కొంటున్న ప్రతీ సమస్యకు భగవద్గీతలో పరిష్కారం దొరుకుతుందని భాగవత్ గీత ప్రవచనకర్త కంచు మోజు రామోహనరావు అన్నారు. పౌర్ణమి పురస్కరించుకుని సారవకోట మండలం కిన్నెరవాడలోని పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో అర్చకులు కొరపాక సిద్దయ్య స్వామి ఆధ్వర్యంలో సోమవారం సత్సంగం కార్య క్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ భగవద్గీత పారాయణం చేయాలన్నారు. అనంతరం ఆయన ప్రవచనాలు చేశారు.

శివరాత్రి ఉత్సవాల కుంభకోణంపై చర్యలు చేపట్టాలి

- ఈవో ఆగడాలకు అడ్డుకట్ట వేయాలి

- శ్రీముఖలింగేశ్వరస్వామి ఆలయ అర్చకులు రాజశేఖర్

విశాలాంధ్ర -జలుమూరు: దక్షిణకాశీగా పేరుపొందిన శ్రీముఖ లింగేశ్వర స్వామి ఆలయంలో ఇటీవల శివరాత్రి పర్వదినం సందర్భంగా నిర్వహించిన ఉత్సవాల్లో చోటు చేసుకున్న కుంభకోణంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని శ్రీముఖలింగేశ్వరస్వామి ఆలయ అర్చకులు, యునైటెడ్ నేషన్స్ ఎగినెస్ట్ కర్ప్షన్ నేషనల్ అంబాసిడర్ నాయుడుగారి రాజశేఖర్ డిమాండ్ చేశారు. నగరంలోని ఏడురోడ్ల కూడలిలోని ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు అన్ని దేవాలయాల్లో ఆన్‌లైన్ ప్రత్యేక దర్శనం టిక్కెట్లు విక్రయిస్తుంటే గత మూడేళ్లుగా ఇటీవల కార్తీకమాసంలో కూడా పూర్వ ఎసీ హరిసూర్యప్రకాశరావు చెప్పినప్పటికీ ఆఫ్‌లైన్‌లోనే టిక్కెట్లు విక్రయించి ఈవో పత్రికా ప్రకటనలో ఇచ్చిన రుసుం కంటే ఐదు రెట్లు అదనంగా విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారన్నారు. అదేవిధంగా సంస్కృతిక కార్యక్రమాలకు రూ.20వేలు ఖర్చు చేసి లక్ష జమ రాస్తున్నారని రాజశేఖర్ తెలిపారు. మనీయార్డర్స్, పార్శిల్స్ ద్వారా అన్నదానానికి వచ్చిన నగదును బయటకు వెల్లడించలేదని చెప్పారు. తక్షణమే రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ సత్యన్నారాయణ శాఖ పరమైన విచారణ జరిపి ఈ అవినీతిని అరికట్టేందుకు తగు చర్యలు తీసుకోవాలని లేకుంటే హైకోర్టును ఆశ్రయిస్తామని రాజశేఖర్ హెచ్చరించారు.